## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:** ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని గ్రామాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా సంభంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల అమలుపై అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పంచాయితీరాజ్ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై ర్యాలీలు, మానవహారాలు, వర్క్‌షాపులు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు ప్రారంభించి అన్ని ప్రదేశాలలో శ్రమదాన కార్యక్రమాలు చేపట్టేందుకు పంచియితీ, మున్సిపల్ అధికారులు, ఎం.పి.డి.ఓలు,ఆర్‌ఢబ్ల్యుఎస్, అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. నీటి వనరుల ప్రాధాన్యాన్ని తెలియజేయడం, ప్రభుత్వ భవనాలు,సంస్మరణీయ స్థలాల సమీపాల్లో పారిశుద్ద కార్యక్రమాలు నిర్వహించేదుకు ప్రణాళిక రూపోంధించుకోవాలన్నారు. వ్యర్థాలు లేని భారతదేశాన్ని సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ మాట్లాడుతు స్వచ్ఛభారత్ దివాస్ , స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్ని కలెక్టర్లను ఆదేశించారు. నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛతాహి ససేవా కార్యక్రమం అమలుపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. పారిశుధ్య కార్మీకులకు అవసరమైన పరికరాల సామాగ్రిని కొనుగోలు చేయాలని, చెత్తనుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మంజులవాణి, జిల్లా పరిషత్ డిప్యూటి సి.ఇ.ఓ. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కర్నూలు | నంద్యాల
వార్త
13 సెప్టెంబర్ , 2024 శుక్రవారం పేజీలు 4


# రిలీవ్ చేసినా.. కొనసాగుతున్న సిసి..!

- ఆ సిసిని ఎందుకు తొలగించలేదు..
- ఆ సిసిపై గతంలో పలు ఆరోపణలు..?
- సిసిగా కొనసాగింపు కోసం ప్రయత్నాలు



**ఆదోని రూరల్,సెప్టెంబరు 12,ప్రభాతవార్త** దేశంలో రెండో ముంబైగా ఆదోని పేరుగాంచినా విషయం పురప్రజలకు తెలిసిన విషయమే. అయితే ఆదోని నియోజకవర్గం రెవెన్యూ డివిజన్ కావడం,కర్ణాటక-ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అభివృద్ధి చెందక వెనుకబడిన ప్రాంతంగా ఎక్కువగా గుర్తింపు ఉండిపోయింది. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆదోనిలో ఉన్న ఆర్డీఓ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఏర్పాటు చేసి ఐఏఎస్ అధికారిని సబ్ కలెక్టర్‌గా నియమించారు. అయితే ఆదోని మొట్టమొదటి సబ్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్ భాద్యతలు చేపట్టారు. ఆ ఐఏఎస్ అధికారికి తెలుగు అర్థం కాకపోవడంతో తెలుగును హిందీలో సంభోదించడానికి తెలుగు హిందీ వచ్చిన అధికారిని సిసిగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అభిషేక్ కుమార్ బదిలీ అనంతరం శివనారాయణశర్మ సబ్ కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించారు. ఆ అధికారికి కూడా సిసిగా అల్లాబకాష్ విధులు నిర్వహించారు. అయితే ఇటీవల కాలంలో ఆ సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ ప్రమోషన్ మీద అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. అయితే ఆ అధికారి బదిలీ కాకముందే సిసి అల్లాబకాష్‌ను 21/8/2024న రిలీవ్ చేశారు. అయితే అధికారి మాత్రం ఇప్పటికీ ఆ కార్యాలయాన్ని వదిలి వెళ్లకుండ అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. అయితే గతంలో విధులు నిర్వహించిన సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ దిలీవ్ చేసిన ఆర్డర్ కాపీ ఉత్తిత్తినేన లేక కాపీ చెల్లుబాటు కాదా అనే పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏదేమైనా ఆ సిసి మాత్రం ఆ కార్యాలయంలో అధికారులందరిని చక్రం తిప్పుతూ అక్కడే పాగా వేసేందుకు సాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ సచివాలయం విఆర్ఓ సిసిగా విధులు నిర్వహించడానికి అర్హుడా..?లేక అనర్హుడా..? ఆ వ్యక్తిని సిసిగా ఎంచుకోవడానికి సహకారాలు అందించిన వ్యక్తి ఎవరు..?ఇప్పటికైనా ఆ అధికారిని ఆ సిసి పదవి నుంచి తొలగిస్తారా..లేదా..అని స్థానిక ప్రజానీకం చర్చించుకుంటున్నారు. అధికారి ఆ కార్యాలయాన్ని వదిలి వెళ్లకుండ ఉండడానికి అక్కడ స్థానికంగా పాగావేసి పలు ఆదాయాలను అలవరచుకున్నాడని దానికోసమే అక్కడే ఉండేందుకు సాయశక్తులా రాజకీయ పలుకుబడితో ప్రయత్నిస్తున్నాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కనుసైగల్లో ఇక్కడ కొన్ని ఫైళ్లను అప్‌లోడ్ చేయించడంలో ఇక్కడ కీలకపాత్రను పోషించారనే విమర్శలు కూడా బలంగా.... వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఆ అధికారి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని వదిలి వెళతారా..లేదా అన్న విషయం వేచిచూడాలి..! రిలీవ్ అయిన సిసి అల్లాబకాష్ ఇంకా ఇక్కడే విధులు నిర్వహించడంపై ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా కొత్త సిసి పరిశీలనలో ఉన్నారని కొత్త సిసి వచ్చిన వెంటనే ఆ వ్యక్తిని మార్చడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మున్సిపల్ కాంప్లెక్స్ పనులు సాగేనా..ఆగేనా..!

**- పనులు సాగాలంటే రూ.1కోటి డిమాండ్..? రూ.20లక్షలకే ఆగిన వైనం..!**

**ఆదోని అర్బన్,సెప్టెంబరు 12,ప్రభాతవార్త** ఎంతో అట్టహాసంగా నూతన మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి టెండర్లు పెట్టి ఎంతో ఉత్సాహంగా లబ్ధిదారులు కూడా టెండర్లు పాడి నూతన కాంప్లెక్స్ ఏర్పడితే ఆదోనికి ఒక మంచి గుర్తింపు,కల వస్తుందనే ఆలోచనలో పురపాలక సంఘం అధికారులు మరియు పురప్రజలు,లబ్ధిదారులు అనుకున్నారు. అనుకన్న విధంగానే నిర్మాణపు పనులు మొదలయ్యాయి. అయితే అనుకున్నవన్నీ జరగవు అన్న రీతిలో నాయకులు మారడంతో అందరూ అనుకున్న ఆశలు గల్లంతు అయ్యాయనే అభిప్రాయం ప్రజల నుండి గట్టిగా వినపడుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న మున్సిపల్ నూతన కాంప్లెక్స్ పనులు ప్రభుత్వం మారడంతో పనులు ఆగిపోయాయి. దీంతో లబ్ధిదారులు లబోదిబోమంటూ అధికారులు,నాయకులను కలిసినా ఫలితం లేని పరిస్థితి కనబడుతుందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెండర్లు పాడి రెండేళ్ల గడిచినా ఇప్పటివరకు కాంప్లెక్స్ పనులు కంప్లీట్ కాకపోవడంతో ఇదేంటని మున్సిపల్ అధికారులను ఎన్నిసార్లు అడిగినా మాట జారవేస్తూ అప్పుడు జరుగుతాయి..ఇప్పుడు జరుగుతాయి..అని చెబుతూ కాలం గడిపేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చెప్పిన టైంకి ఇవ్వకుండా ఎన్నిసార్లు ఇలా చెబుతారని లబ్ధిదారులు వాపోయినా ఫలితం కనిపించడం లేదని వారి బాధను వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు అయితే ప్రభుత్వం మారడంతో మారిన నాయకులు కొంతమంది కాంట్రాక్టర్ల నుండి రూ.1కోటి వరకు డిమాండ్ చేసినట్లు సమాచారం. దీనిని విన్న ఆ కాంట్రాక్టర్ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిల్లో రూ.20లక్షల వరకు ఇవ్వడానికి తల ఊపినట్లు తెలుస్తోంది. అయితే అది సరిపోదని రూ.1కోటి ఇస్తే గాని పని ముందుకు సాగదని తేల్చిచెప్పినట్లు పెద్దఎత్తున పుకార్లు షికార్లు చేస్తున్నాయి.



**అధికారులు బిల్లులు ఆపినందుకే పనులు చేయడం లేదు.. - కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ :**

పట్టణంలో నూతన మున్సిపల్ కాంప్లెక్స్ రూపుదిద్దుకుంటే ఎంతో బాగుంటుందని తమకు ఒక మంచి పేరు కూడా వస్తుందనే ఉద్దేశ్యంతో లాభం ఎక్కువ లేకపోయినా టెండర్లు పాడి వర్క్ స్టార్ట్ చేసి ఎంతో నాణ్యతతో పనులు చేస్తుంటే అధికారులు మాత్రం ఇన్‌టైంలో బిల్లులు ఇవ్వకుండ చాలా ఇబ్బంది పెడుతున్నారని ఎన్నిసార్లు అధికారులను కలిసి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని రెండుసార్లు లెటర్లు రాసి మరీ అధికారులకు అందచేసినా ఎందుకో కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఇంచార్జ మున్సిపల్ కమీషనర్‌కు తెలియజేసినా అస్సలు పట్టించుకోవడం లేదని ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని ఇంతవరకు తనను ఎవ్వరూ డబ్బులు అడగలేదని ఎందుకో బిల్లులు మాత్రం ఇవ్వడం లేదని కాంట్రాక్టర్ తెలియజేశారు.

**ఇసుక కొరత వలనే మున్సిపల్ కాంప్లెక్స్ పనులు జరగడం లేదు : - మున్సిపల్ ఇంచార్జ కమీషనర్ అనుపమ**

మున్సిపల్ కాంప్లెక్స్ పనులు ఇసుక కొరత వలన జరగడం లేదని ఇదే విషయమై సబ్ కలెక్టర్‌కి కూడా తెలియజేశామని ఇంచార్జ్ కమీషనర్ అన్నారు. కాంప్లెక్స్ విషయంలో బిల్లుల గురించి ఇంతవరకు తన దగ్గరకు ఎవ్వరూ రాలేదని వచ్చి నాకు చెప్పినా రెస్పాండ్ కాలేదని చెప్పడం సరికాదని వర్క్ బిల్లులు అప్రూవల్ కోసం పెట్టామని అప్రూవల్ అయిపోయిన వెంటనే బిల్లులు శాంక్షన్ అవుతాయని తెలియజేశారు. త్వరలో కాంప్లెక్స్‌కి అవసరమైనంత ఇసుక వచ్చే విధంగా అధికారులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు కూడా చేపడతామని తెలియజేశారు.

## కలెక్షన్ ఫుల్ అభివృద్ధి నిల్

**ఆలూరు రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ఆలూరులో ప్రతి బుధవారం వారపు సంత నిర్వహిస్తారు కాని ప్రతి సంవత్సరం తొమ్మిది నెలలకు టెండరు వేస్తారు. ఈ సంవ్సతరం కూడా తొమ్మిది నెలలకు రూ.2.11లక్షలకు బోయ నాగరాజు వేలం దక్కించుకున్నారు. అలాగే డైలీ మార్కెట్ బోయ వెంకటలక్ష్మి రూ.2.63లక్షలకు దక్కించుకున్నారు. అలాగే బస్టాండ్ డైలీ రూ.3.05లక్షలకు దక్కించుకున్నారు. గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం తొమ్మిది నెలలకు ఒకసారి ఇంత ఆదాయం వస్తున్నా ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించకపోవడం గమనార్హం. ప్రతి బుధవారం చుట్టుపక్కల ఉండే గ్రామస్తులు ఆలూరు వారపు సంతకు వస్తుంటారు. సంతలో వ్యాపారం నిర్వహించే వ్యాపారస్తులు ఎండకు ఎండుతూ వానకు నానుతూ వ్యాపారం నిర్వహిస్తున్నామని కాని ప్రతి వారం సుంకం వసూళ్లు చేస్తున్న కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించడంలేదని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయం పై ఈవోఆర్డీ ప్రకాష్ నాయుడును వివరణ కోరగా సంత మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్ పెండింగ్‌లో ఉన్నందువల్ల ఎలాంటి అభివృద్ధి చేయలేకపోతున్నామంటూ తెలిపారు. వాటిని ఓపెన్ చేసిన వెంటనే వ్యాపారస్తులకు షెడ్లు నిర్మిస్తామని తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ..



**నంద్యాల, సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిదిక విరాళాల వెల్లువ కొనసాగుతుంది. విజయవాడ జలవాడ కావడముతో వారిని అదుకునెందుకు అలాగే సియం సహాయ నిదికి జనము విపరీతముగా విరాళాలను అందిస్తున్నారు. అందులో బాగంగా బుదవారము నంద్యాల ప్రవేటు పాఠశాలల యాజమాన్య రూ 1.30లక్షల చెక్కును మంత్రి ఫరూక్ అందించారు. నంద్యాల పట్టణంలోని ఉన్న యస్‌డిఅర్ పాఠశాల కరస్పాడెంట కొండారెడ్డి, రూ 100000, కరుణామయుడు పాఠశాల కరస్పాడెంట్ దసత్గఇరి దండె నరేష్ మరియు విద్యార్థులు కలిపి రూ 30000లను మంత్రికి అందించారు.ఎపిలో జరిగిన వరద విపత్తుల కారణంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిదికి ఈ విరాళాలు అందిస్తున్నామని చెప్పారు. ఈసందర్బమగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపతుత్లఉ ఏర్పడి తీవ్రంగా నష్టపోయిన వారికి తమ వంతు సహాయంచేయడానికి పాఠశాల యాజమాన్యం ఉపాద్యాయులు విద్యార్థులు ముందుకు రావడము అబినందనీయమని అన్నారు.రాష్ట్రఓ ఎలాంటి విపత్తులు ఎదురైనా నంద్యాల విద్యాసంస్థల తరుపున అపన్న హస్తం అందచేస్తున్నారని తెలిపాఈరు. చిన్నప్పటి నుండి విద్యార్తులకు పేవా గుణాలు అలవాటు చేస్తున్న యస్‌డిఅర్ స్కూల్స్ అదినేత కొండారెడ్డిని మరియు కరుణామయుడు విద్యా సంస్థల అదినేత దండె దస్తగిరి., దండె నరేస్‌ని అబినందించారు. అందరూ ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు కష్టాల్లో ఉన్న వ్యక్తులకు సహాయం అందించే గుణం అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు. దాతలు కొండారెడ్డి, దస్తగిరి మాట్లాడుతూ విద్యార్థులుకు చదువు క్రమశిక్షణ తో పాఈటు కష్టాలల్లో ఉన్న వ్యక్తులకు సహాయం అందించాలనే గుణం నేర్పించడము జరుగుతుందని ఒక్క పిలుపుతో విద్యార్థినీ విద్యార్థులు ఉపాద్యాయులు పెద్ద మొత్తంలో వదర బాదితుల సహాయార్థము ముఖ్య మంత్రి సమాయనిదికి విరాళం ఇవ్వడము అనందంగా ఉందని తెలిపారు.,

# ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ పై.. కొనసాగుతున్న ఉత్కంఠ..!

- యువగళం పాదయాత్రలో వైకుంఠం ఫ్యామిలీకి సముచిత స్థానం కల్పిస్తామని హామీ
- నారా లోకేష్ చుట్టు ప్రదక్షిణలు చేస్తున్న వైకుంఠం జ్యోతి శివప్రసాద్
- ఆలూరు ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి శివప్రసాద్‌కు ఇస్తారని సమాచారం
- ఇటు గౌడ్‌కు అచ్చెన్నాయుడు పత్తిపాడు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సమాచారం

2లో



**ఆలూరు రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** రాయలసీమ పశ్చిమ ప్రాంతం ఆలూరు నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతున్నాయి. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పదవి కోసం నేతలు నువ్వా నేన్నా అన్నట్లు పోటీ పడుతున్నారు. ఇప్పటికే వైకుంఠం జ్యోతి శివప్రసాద్ ఇన్‌చార్జ్ బాధ్యతల కోసం పావులు కదుపుతుంటే తాజాగా ఆలూరుకు ఆనుకొని ఉన్నా పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుడు ఆలూరులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. మరో వైపు కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి కూడా ఆలూరు వైపు మొగ్గు చూపుతున్నట్లు వార్త గుప్పుమంటుండడంతో అసలు ఆలూరు రాజకీయాల్లో ఏమి జరుగుతుందన్న ఆసక్తి తెలుగు తమ్ముళ్లో నెలకొంది. ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌గా వీరభద్ర గౌడ్ కొనసాగుతున్నారు. రెండుసార్లు టీడీపీ తరుపున ఆలూరు ఎమ్మెల్యేగా పోటీచేసి వీరభద్రగౌడ్ స్వయం తప్పిదాల వల్ల ఓడిపోయారని సొంత పార్టీ నేతలు గుసగుసలాడుతున్నారు. గతంలో 2014 నుంచి 2019 వరకు ప్రభుత్వం లేకపోయినా టీడీపీ జెండా మోసినవారినికాదని కొత్తవారికి అవకాశాలు ఇస్తూ సీనియర్లను అవమానపరుస్తున్నారంటూ తమ బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోనే ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తుంది. దీని పై వీరభద్ర గౌడ్ ఏకపక్ష వ్యవహార శైలిని సొంత పార్టీ నేతలే వ్యతిరేకిస్తున్నారు. పార్టీకి మొదటి నుంచి సేవలు చేసిన వారు కాకుండా వెన్నుపోటుదారులను ప్రోత్సహిస్తున్నారంటూ సొంత పార్టీ నేతలే బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా భాగస్వామ్య పార్టీలైనా బీజేపీ, జనసేన పార్టీలను కలుపుకోవడంలో విఫలమయ్యారని ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న కూడా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలకు సైతం బీజేపీ, జనసేన నేతలను దూరం పెడుతున్నారు. దీంతో బీజేపీ, జనసేన నేతలు వీరభద్రగౌడ్ పై గుర్రుగా ఉన్నారు. పార్టీ నేతలను సమన్వయం చేయడంలో విఫలం కావడం, కూటమి పార్టీ నేతలను విమర్శించడం కొందరికి మాత్రమే అందుబాటులో ఉండడం వంటి కారణాలు వీరభద్రగౌడ్ నాయకత్వాన్ని సొంత పార్టీ నేతలే వ్యతిరేకించేలా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వీరభద్ర గౌడ్ అందరిని కలుపుకోని పోవాలంటూ అధిష్ఠానం ఆదేశించినట్లు సమాచారం. దీన్ని అదునుగా తీసుకుని ఇన్‌చార్జ పదవి కోసం పార్టీ సీనియర్ నేతలు పావులు కదుపుతున్నారు. చాలా కాలంగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్నా వైకుంఠం ఫ్యామిలీ ఆలూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు యువగళం పాదయాత్రలో వైకుంఠం ఫ్యామిలీకి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. దీంతో తమకు ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించాలని వైకుంఠం ఫ్యామిలీ కోరుతున్నట్లు తెలుస్తుంది. ఉన్నత విద్యావంతురాలు....









# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటుపై కసరత్తు..

**- ఎంఎస్‌ఎంఈ ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ ఆహారశుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ సెర్పు ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్నారు. ఈశాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూత ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈరంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్ళతో దెబ్బతిన్న ఈరంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఎంఎస్‌ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తిచేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. అయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటుచేసుకునే అంశంపై కసరత్తుచేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు ప్రైవేట్ భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమలులోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటులోను అవలంబించాలన్నారు. పూనే వంటి చోట్ల ఇలాంటి విధానం అమలులో ఉందని అధికారులు చెప్పగా అలాంటి విధానాలు పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్‌ఎంఈలతో అనుసంధానం చేయాలని వారిని ప్రోత్సహించాలన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్‌ను ఇవ్వాల్సిన అవసరం ఉందని దానిపై కసరత్తు చేయాలన్నారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్‌లను మోడ్రనైజేషన్ చేయాలని ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు సర్వీసు అందించేవిధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్‌లను పూర్తిచేయాలన్నారు. ఎంఎస్‌ఎంఈకి క్రిడిట్ గ్యారెంటికి రూ.100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రొత్సాహకాలు ట్రైనింగ్ అందేలా చూడాలన్నారు.

## చిన్నారులను దేశానికి ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దండి

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల వెంకటలక్ష్మీ**

2లో




**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** అంగన్‌వాడీ కేంద్రాలు అందజేస్తున్న టేక్ హోం రేషన్‌ను గర్భిణి స్త్రీలు తప్పనిసరిగా తీసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల వెంకటలక్ష్మి అంగన్‌వాడీ/సిడిపిఓలకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సునయన అడిటోరియంలో నిర్వహించిన 7వ రాష్ట్రీయ పోషన్ మాహ్-2024 అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా చైర్మన్ గజ్జెల వెంకటలక్ష్మి, జాయింట్ కలెక్టరు బి నవ్యలు పాల్గొన్నారు. ఈసందరభంగా రాష్ట్ర మహిళా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రీయ పోషన్ మహ్ కార్యక్రమం ద్వారా దేశంలో ఉన్న అనేక మంది మహిళలు చిన్నారులు, గర్భిణి స్త్రీలలో రక్తహీనతను నివారించేందుకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ఈకార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎక్కడైతే మహిళల్లో రక్తహీనత, చిన్నారుల్లో ఎదుగుదల లోపాలు అనిమియా తక్కువశాతం ఉంటుందో ఉన్న జిల్లాలను గురించి అక్కడ సమావేశాలు నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే టేక్ హోం రేషన్‌ను గర్భిణీ స్త్రీలు తింటున్నారా లేదా అని గర్భిణి స్త్రీలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్య వంతంగా, రాజకీయ పరంగా సామాజికంగా వృద్ధి చెందాలన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా టిటి ఇంజెక్షన్ తీసుకోవాలని, అదేవిధంగా బాలింతలు చిన్నారులకు తల్లిపాలు అందజేయాలన్నారు. అంగన్‌వాడీ పాఠశాలలకు పిల్లలను ఖచ్చితంగా పంపాలని, గతంలో మహిళా కమిషన్ సభ్యులుగా ఉన్న సమయంలో చాల అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని అందులో వున్న అంగన్‌వాడీ ఎంతో ఓపికగా పిల్లలకు ఆటా పాటలతో పిల్లలకు విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. పిల్లలు మొదటగా విద్యను అక్కడి నుంచే విద్యను అభ్యసించడం జరుగుతుంద న్నారు. ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట ఇబ్బందులకు గురికాకుండా ఉండేవిధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. పనిచేసేచోట ఎటువంటి వేదింపులకు గురైనా పోష్‌యాక్ట్ అనేది అమలులో ఉందని సదరు చట్టాలపై కూడ అవగాహన కల్పిస్తామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకునేందుకు తగిన సహాయ సహకారాలు అందజేసిన జిల్లా కలెక్టరుకు మహిళా కమిషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టరు డా.బి నవ్య మాట్లాడుతూ 2018లో "పోషణ్ మాహ" అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టును 8 భాగాలుగా ....



## ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ పై.. కొనసాగుతున్న ఉత్కంఠ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అయిన వైకుంఠం శివప్రసాద్ భార్య వైకుంఠం జ్యోతి పార్టీ ఇన్‌చార్జ్ పదవిని ఆశిస్తున్నారు. మరో వైపు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న తిక్కారెడ్డి సైతం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం సై అంటున్నారు. రెండుసార్లు మంత్రాలయ నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన తిక్కారెడ్డి పరాజయం పాలయ్యారు. ఈసారి మంత్రాలయం టికెట్‌ను తిక్కారెడ్డి త్యాగం చేయడంతో జిల్లా బాధ్యతలను అధిష్ఠానం అప్పజెప్పింది. పార్టీ కోసం ఎమ్మెల్యే టికెట్‌ను త్యాగం చేసిన తనకు ఆలూరు నియోజకవర్గం టీడీపీ బాధ్యతలు అప్పజెప్పాలని తిక్కారెడ్డి కోరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతల కోసం సొంత పార్టీ నేతల్లో ఒక వైపు యుద్ధం కొనసాగుతుంటే తాజాగా ఓ యువనేత ఫ్లెక్సీలు ఆలూరులో కలకలం రేపుతున్నాయి. 2019లో ఆలూరు ఎమ్మెల్యేగా మరియు మంత్రిగా పనిచేసిన ప్రస్తుతం గుంతకల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న గుమ్మనూరు జయరామ్ కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ ఫ్లెక్సీలు ఆలూరులో పెద్దఎత్తున ఏర్పాటయ్యాయి. గుమ్మనూరు జయరామ్ తన కుమారుడు ఈశ్వర్ రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధిష్ఠానం ముందు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇందుకోసం తన సామాజిక వర్గం మంత్రుల దగ్గర కూడా అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే జయరామ్ ఒత్తిడి చేస్తున్నట్లు మరియు ఇందు కోసం పార్టీకి భారీగా ఫండ్ ఆఫర్ చేసినట్లు ఆలూరు నేతలు గుసగుసలాడుతున్నారు. మొత్తానికి ఆలూరు నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. నేతల మధ్య సమన్వయం లేకపోవడమా ఎవరికి వారే ఇన్‌చార్జ్ బాధ్యతల కోసం తమ తమ ప్రయత్నాలు కొనసాగిస్తుండడంతో పార్టీ కార్యకర్తలు ఎవరి మాట వినాలో ఎవరి మాట ఆలకించాలో తెలియక నలిగిపోతున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు సైతం ఆలూరులో చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లు ఆయన చెప్పినట్లు వింటున్నారంటూ ఇటు గౌడ్ వర్గీయులు, ఇటు టీడీపీ సీనియర్ నాయకులు మరియు వైకుంఠం వర్గీయులు గందరగోళానికి గురవుతున్నారు. వెంటనే అధిష్ఠానం కలుగజేసుకుని నియోజకవర్గ పరిస్థితులను సరిదిద్దాలని తెలుగు తమ్ముళ్లు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## చిన్నారులను దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దండి

**(మొదటి పేజీ తరువాయి ) :** విభజించి స్త్రీలకు, చిన్నారులలో రక్తహీనత లేకుండా ఎదుగుదల లోపం లేకుండా పూర్తిస్థాయిలో పనిచేయడం జరుగుతుందన్నారు. అయితే నివేదిక ప్రకారం కోడుమూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు ప్రాజెక్టు పరిధిలో వయసుకు తగ్గ బరువు లేకపోవడం, అనీమియాతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలు ఈ జిల్లాలో ఎక్కువగా ఉన్నారని సదరు ప్రాజెక్టుల మీద కూడ సిడిపిఓలు, ఐసిడిఎస్ పిడి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిడబ్ల్యుసి కమిటీ చైర్మన్ జుబేదా బేగం మాట్లాడుతూ బాల్య వివాహాలు చాల వరకు తగ్గాయని అయితే పూర్తిగా తగ్గలేదని వాటి వల్ల వచ్చే గర్భం వల్ల చాల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అదే 18 సంవత్సరాల తరువాత వివాహం అయితే ఎటువంటి అనారోగ్యసమస్యలు లేకుండా జన్మించే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వెంకటలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు పోష మహోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని అయితే ఈసంవత్సరం మాత్రం మహిళా కమిషన్ సమన్వయంతో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1886 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయని వాటి ద్వారా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు 40 వేల మందికి చిన్నారులకు సుమారుగా ఒక లక్ష 7 వేల మందికి సేవలు అందిస్తున్నామని ఇందులో 45 వేల ప్రీ స్కూల్లో చిన్నారులు ఉండడం జరిగిందన్నారు. అనంతరం 10 మంది గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్, జాయింట్ కలెక్టరు, సిడబ్ల్యుసి కమిటీ చైర్మన్ చేతుల మీదుగా సీమంతం నిర్వహించి వారు తీసుకోవాల్సిన పోషకాహారాలు, జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రెటరీ వసంతబాల, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రోహిణి, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మీ, సమగ్ర శిక్షా పిఒ స్నేహలత, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి మెంబర్ సులోచన, పిడియాట్రిక్స్ వైద్యులు ప్రకాష్ కుమార్, నర్మదా, డిప్యూటి డిఈఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్మికంపోస్టుతో పంచాయతీ ఆదాయిన్ని పెంచాలి

**గోనెగండ్ల సెప్టెంబరు 12 ప్రభాతవార్త**



అక్టోబరు నెల 2వ తేది నుంచి ప్రతి రోజు తప్పని సరిగా ప్రతి గ్రామ పంచాయతీ లో వర్మీకంపోస్టును తయారు చేయాలని ఆదోని డీఎల్‌పీవో నూర్జహన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని వర్మీకంపోస్టు కేంద్రమును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17 వతేది నుంచి అక్టోబరు నెల 2వ తేది వరకు స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీ అధికారులు పాటించాలని కోరారు. గ్రామాలలో తాగునీరు సమస్య వీదిదీపాలు సమస్య లేకుండా చుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్, మలాంగ్, సుబాన్, అనిల్ పాల్గొన్నారు.

## మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరంగా ఉంది

**- సీపీఎం జిల్లా నాయకుడు కె.పి.నారాయణస్వామి**



**ఆలూరు రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతి చెందడం బాధాకరమని సీపీఎం జిల్లా నాయకుడు కె.పి.నారాయణస్వామి అన్నారు. గురువారం సీపీఎం ఆలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన చేసి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి షాకీర్ మాట్లాడుతూ మంచి డైనమిక్ లీడర్‌ను కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఇది మా పార్టీకి, దేశానికి తీరనిలోటన్నారు. మన దేశం ఒక గొప్ప మేధావిని, నాయకుడిని కోల్పోయిందన్నారు. సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా మూడు సార్లు పనిచేశారన్నారు. ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు, భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిటికల్ బ్యూరో పార్లమెంట్ వర్గీప్ నాయకుడు విశాఖపట్నంలో జరిగిన సీపీఎం మహాసభలో సీతారాం ఏచూరి పార్టీ ఐదవ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని అలాగే ఆయన విద్యాభ్యాసమంతా ఢిల్లీలోనే సాగిందన్నారు. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం చేశాడన్నారు. సీబీఎస్ఈ పరీక్షల్లో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారన్నారు. సెయింట్ జోసఫ్ కళాశాలలో బీఏ అన్సరీ ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ విద్యాలయంలో ఎం.ఏ.ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింట్లోను ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని, 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్ట్ అయ్యారని ఫలితంగా జేఎన్‌యూలో చేరారు. 1974లో స్టూడెంట్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుడిగా చేరారు. అత్యవసర పరిస్థితి సమయంలో ఆయన కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తరువాత జేఎన్‌యూ విద్యార్థి నాయకుడిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆ తరువాత అంచెలంచెలుగా ఎదిగి సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో భారత కమ్యూనిస్ట్ పార్టీలో కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్‌బ్యూరోలో ఏచూరికి చోటు దక్కిందన్నారు. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారని అలాగే పార్లమెంట్ దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలు తీసుకురావడంతోపాటు వాటి పై ప్రశ్నలకు సంబంధించిన సభ్యుడిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సభ్యులు షేకాన్న, కృష్ణ, మైనా, గోవర్ధన్, రత్నమ్మ, విఠల్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్ సాహెబ్‌ను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పట్టణానికి చెందిన టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా నాయకుడు అన్వర్ సాహెబ్‌ను పరామర్శించారు. ఇటీవలే అన్వర్ సాహెబ్ గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గురువారం సాయంకాలం అన్వర్ సాహెబ్ ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అన్వర్ సాహెబ్ ఆరోగ్యరీత్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బీసీ రాజారెడ్డి సూచించారు. బీసీ రాజారెడ్డి వెంట పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఉన్నారు.

## శరీన్ నగర్ వినాయకుడికి ఘనంగా పూజలు



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నగరంలోని కల్లూరు అర్బన్ శరీన్ నగర్‌లో ఎరుకల కుమార్ కుటుంబ సభ్యులు వినాయకచవితి పురస్కరించుకొని ఈనెల 7న 18 అడుగుల గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈనేపథ్యంలో గురువారం ఎరుకల కుమార్, ఎరుకల మునెమ్మ, ఎరుకల వంశీ, ఎరుకల బబ్లు, తిలక్, సాయి, తులశమ్మ, శాంతి, శృతి, నందిని మిత్రబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాన్ని హైదరాబాద్ నుండి తరలించినట్లు చెప్పారు. అన్నదానంకు స్థానిక ప్రజలు దాదాపు 600 మందికిపైగా హాజరుకావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుకుంద గౌండ మహెబుబ్ బాష వరదబాధితులకు లక్ష విరాళం

**: హర్శం వ్యక్తం చేసిన శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో నష్టం వాటిలిన ప్రజలకు ఆర్థిక సహాయంను అందించేందుకు మేము సహితం అంటూ ముందుకు స్వచ్ఛందంగా రావడంపై శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హర్శం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కురుకుంద గ్రామానికి చెందిన గౌండ మహెబుబ్ బాష వరద బాధితులకు లక్ష చెక్కును ఎంఎల్ఏకు అందజేశారు. ఈ సందర్భంగా మహెబుబ్‌బాష మాట్లాడుతూ వరదలో సర్వం కోల్పోయి నిసహాయస్థితిలో ఉన్న ప్రజలకు తమ వంతు సహకారం అందించడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా వరద బాధితులకు ఆర్థికసహాయం అందించడం మంచి శుభపరిణామని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బాదితులకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ అండగా నిలవడంతో మరోసారి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, గ్రామ నాయకులు మల్లికార్జునరెడ్డి, ఆర్ఎంపి డాక్టర్, వెంకటేశ్వర్లు, డి.రఫీ, డి.షఫివుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా వ్యాప్తంగా వ్యాధులు ప్రభలకుండా అన్ని తాలూక, మండలస్థాయి హాస్టళ్ళల్లో సీజనల్ వ్యాధులు ఆరికట్టడానికి మెడికల్ క్యాంపులు అన్ని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టళ్ళల్లో ఏర్పాటు చేయాలని పిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అయ్యన్న, కార్యదర్శి సురేష్‌లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏఓ ఆరుణకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అకాల వర్షాల వల్ల సీజనల్ వ్యాధులతో విద్యార్థులు తీవ్ర విషజ్వరాలకు గురవుతున్నారని ఈహాస్టళ్ళల్లో త్రాగునీరు ఆపరిశుభ్రంగా వాతావరణం ఉండడం ద్వారా వ్యాధులు సోకడం జరుగుతుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారు. వీరి తల్లిదండ్రులు పిల్లలను వదిలేసి నిత్యం వలసలు వెళ్లడం వల్ల వారి బాగోగులు పట్టించుకోకుండా పోవడం వంటివి విద్యార్థులు వారు బాధలు ఎవరు చెప్పలేక పాఠశాలకు వెళ్లకుండా పోతున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు అన్నిప్రభుత్వ హాస్టళ్ళల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి విద్యార్థులు ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరగడం పట్ల హర్షం

**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా జరగడం పట్ల సీఐ అశోక్‌కుమార్‌కు, అధికారులకు గణేష్ ఉత్సవకమిటీ తరపున గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సుబ్బరాజు హిందూ భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ అశోక్‌కుమార్‌కు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ మండలాధ్యక్షుడు సుబ్బరాజు, గురురాజగౌడ్, రాఘవేంద్రశెటిట , కురుబ వీరేష్, గిరి, చంద్రశేఖర్, గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సిద్ధాంతాలను పాటించాలి

**- కౌతాళం పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక**

**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త;** కౌతాళంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గౌరవాధ్యక్షులు ఆనంద్‌రాజ్ ఆధ్వర్యంలో గురువారం కౌతాళం పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో కౌతాళం పట్టణ నూతన కమిటీ మండలాధ్యక్షులుగా కె.జగదీష , చంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా శంఖభేరి ఉలిగయ్య, ప్రధాన కార్యదర్శిగా బావిగడ్డ రాము, కోశాధికారిగా పరుసు, ప్రచార కార్యదర్శిగా సురేష్, సమాయ కార్యదర్శిగా రాజు, మండలాధ్యక్షులు ఆనంద్, మండల గౌరవ సలహాదారులు ఎస్.ఆనంద్, ఉపాధ్యక్షులు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, మండల ట్రెజరర్‌గా రేవన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్‌రాజు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ సిద్ధాంతాలు ప్రతిఒక్కరూ పాటించి ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులు సహనానికి దన్యవాదాలు



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నిమజ్జనము రోజున కోవెలకుంట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అబినందనీయని నిమజ్జన కమిటి అధ్యక్షులు గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. 11వతేదిన కోవెలకుంట్ల పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు కమిటి అధ్యక్షలు గడ్డంరామకృష్ణారెడ్డి సారథ్యంలో నిర్వహించారు. అయితే ఉదయం నుండి రాత్రి 10గంటల వరకు సంబరాలు జరుపుకుంటున్న తీరును పోలీసులు ఎంతో ఓర్పుతో నేర్పుతో వ్యవహరించారని అందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు చెప్పారు.

## వరద బాధితులకు విరాళాలు సేకరణ

**మంత్రాలయం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం, మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో విజయవాడ వరద బాధితులకు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు వరదరాజులు, అశోక్‌రెడ్డి, రచ్చుమర్రి గ్రామానికి చెందిన బండ్రాళ్ళ నరసింహులు, పోలి వీరేష్, శివ, తిమ్మప్ప ఆధ్వర్యంలో ఈ విరాళాలు సేకరించారు. గ్రామంలోని ప్రతిఇంటికి తిరుగుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం కోసం ఈ విరాళాలు సేకరిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. మంత్రాలయంలోని తుంగభద్ర నదీతీరంలోని దుకాణాలు, ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్ళు వారితో మీకు తోచినంత సాయం చేయాలని కోరుతూఈ విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నక్కి వెంకటేష్, నాయకులు మేకల నరసింహ, శివ, రాఘవేంద్ర, దేవిడ్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికలు రూపొందించండి

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** అక్టోబరు 2న గాంధీజయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు ప్రణాళికలు రూపొందించాలని నగర పాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్ అధికారులను అదేశించారు. దేశవ్యాప్తంగా మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 17 నుంచి అక్టోబరు 1 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరుగుతాయని అక్టోబరు 2 కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ దివాస్‌గా నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, డిఈఈ నరేష్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, ఏఈలు దినేష్, బాను తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటి గార్డ్స్ పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న సెక్యూరిటి గార్డ్స్‌కు చెల్లించాల్సిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటియుసి నాయకులు కోరారు. గత ప్రభుత్వం నుంచి రావాల్సిన జీతాలు కూడ ఇవ్వలేదని సెక్యూరిటి ఏజెన్సీ ఎండిని అడిగితే ప్రభుత్వం నుంచి నాకు 6 నెలల బిల్లులు రావాల్సి ఉన్నాయని ఇంతవరకు బిల్లులు నయపైసా కూడ మా అకౌంట్లలోకి జమకాలేదు అయినా వెంటనే పెండింగ్ జీతాలు వేస్తానని ఎండి చెప్పడం జరిగింది. సెక్యూరిటి గార్డ్స్‌కు నాలుగు నెలల జీతాలు రానందు వల్ల కుటుంబాలు నడువడం చాల ఇబ్బందికరంగా ఉందని వేతనాలు ఇవ్వకుండా పనిచేయమంటే మేం ఏవిధంగా పనిచేయాలని వారన్నారు. మాకు పెండింగ్ వేతనాలు ఇచే ౦తవరకు మేం విధులకు హాజరుకాలేమన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి నగరకార్యదర్శి జి చంద్రశేఖర్ ఆసుపత్రి సెక్యూరిటి గార్డ్స్ నాయకులు ప్రణిత్‌రాజు, సుంకన్న, బాలన్నలు పాల్గొన్నారు.

## సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సర (2024-25) విద్యార్థులకు దీక్షారంభ కార్యక్రమం



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సరం (2024-25 బ్యాచ్) విద్యార్థులకు దీక్షారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా.వివి సుబ్రమణ్యకుమార్ అధ్యక్షత వహించి కళాశాల ఘనత గురించి చాటి చెప్పారు. ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ విచ్చేసి క్లస్టర్ యూనివర్శిటిలోని మూడు కళాశాలల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తు క్లస్టర్ యూనివర్శిటి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విశిష్ట అతిథి క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటిలో చదవడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. క్లస్టర్ యూనివర్శిటి వివిధ విభాగ అధిపతులు, కళాశాలలోని వివిధశాఖల అధ్యక్షులు పాల్గొని తమ తమ సెబ్జెక్టుల యొక్క ప్రాధాన్యతను పిపిటి ద్వారా ప్రజెంట్ చేశారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఒక సక్రమైన అవగాహన కలిగిందని విద్యార్థులు తన ఆనందాలను వ్యక్తపరిచారు.

## గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా నిర్వహించడం పట్ల ధన్యవాదాలు

**ఆదోనిలీగల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త;** వినాయక చవితి పండగ, వినాయక విగ్రహ నిమజ్జనం విజయవంతం, శాంతియుంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంపీహెచ్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ.నూర్‌అహ్మద్ తెలిపారు. గురువారం ఆదోనిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసు శాఖ ఎక్కడా తప్పులు జరగకుండా అహోరాత్రులుకృసి చేయడం వారి అంకితభావానికి నిదర్శమన్నారు. ప్రజలుకూడా పోలీసులకు సహకరించడంతో పని మరింత సులువైందన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ పురపాలక అధికారులు నిరంతరం కృషి, విశ్రమించకుండా శ్రమించిన కార్మికులు వెరసి ఆదోనిలో వినాయక చవితి జరిగినంతకాలం ఆదోని పరిశుభ్రంగా పచ్చగా ఉందన్నారు. పురపాలక శాఖ అన్నిస్థాయిల ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కొత్తగా వచ్చిన సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కృషి అమోఘమని కొనియాడారు. ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వరద బాధితులకు చేయూత



**ఆదోని, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** టిడిపి ఇంచార్జ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు వరదలకు తీవ్రంగా నష్టపోయిన విజయవాడ బాధితులకు చేయూత నందించారు. గురువారం విజయవాడ లోని 54వ వార్డు ఉర్మిళ నగర్, గొల్లపూడి వీధి, భోజీనగర్, భవాణిపురం కాలనీలు అన్ని కలిపి 1000నిత్యావసర కిట్లను పంపిణీ చేసినట్లు ఉమాపతినాయుడు తెలిపారు. ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి టిజీ భరత్, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి పాల్గొన్నారు.

## సిఐని కలిసిన మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు



**దేవనకొండ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** దేవనకొండ మండల నూతన సిఐ గిరిబాబును గురువారం దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని ఆయన కోరారు.

## ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

**మద్దికెర, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆర్ఎంపి డాక్టర్ హుస్సేన్ సాహెబ్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రమైన మద్దికెర మెయిన్ బజార్ నందు గత సోమవారం ప్రథమ చికిత్స కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. తను పిబిబిఎస్‌సి నర్సింగ్ కోర్సు చదవడం వల్ల వైద్యసేవల పట్ల పూర్తిగా అవగాహన ఉందన్నారు. మహారాష్ట్రలో 8ఏళ్ల పాటు వన్‌లెస్ ప్రైవేట్ నర్సింగ్ హోంలో, ఐదేళ్ల పద్మావతి నర్సింగ్ హోంలో ఉంటూ శిక్షణ పొందామన్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉంటే తమ క్లినిక్‌ను సంప్రదిస్తే ప్రథమ చికిత్సలు చేసి వైద్య సేవలు అందిస్తామన్నారు. మెరుగైన వైద్యం కోసం ఎక్కడికి వెళ్లాలనే విషయంపై కూడా వివరిస్తామన్నారు.

## ఫేక్ సర్టిఫికేట్లు జారీ చేయడంలో పాలుపంచుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ కౌతాళం మండలంలో ఫేక్ సర్టిఫికేట్లను జారీ చేయడంలో పాలుపంచుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకల రవి అన్నారు. గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్లను జారీ చేయడంలో పాలు పంచుకున్న వారిపైన అందుకు సహకరించిన వారిపైన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ రాజు, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కృష్ణ, మంత్రాలయం అధ్యక్షుడు బజారి, హనుమేష్ పాల్గొన్నారు.

## ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరం

**ఆలూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

దేశం, సిపిఎం పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి, మండల కార్యదర్శి షాకీర్‌లు తెలిపారు. గురువారం ఆలూరు అంబేద్కర్ సర్కిల్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి గురువారం మధ్యాహ్నం అనారోగ్యంతో ఢిల్లీ ఆసుపత్రిలో మరణించడంతో మంచి డైనమిక్ లీడర్‌ను కోల్పోవడం బాధగా ఉందన్నారు. ఇది మా పార్టీకి, దేశానికి తీరని లోటు అన్నారు. మన దేశం ఒక గొప్ప మేధావిని, నాయకుడిని కోల్పోయిందన్నారు. విశాఖపట్నంలో జరిగిన సిపిఎం మహాసభల్లో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. ఆయన ఆశయాలను నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈశ్వర్‌గౌడ్, ఆర్టీసి యూనియన్ మాజీ నాయకులు దాదాభాషా, శేఖున్‌బీ, కృష్ణ, మైన, గోవర్ధన్, రత్నమ్మ, భారతి, నాగరాజు, వీరేష్, విఠల్, గౌసియా, గిరిమూర్తి, ఆకిరానంద, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి భాదాకరం



**ఆదోని, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** కామ్రేడ్ సీతారాం ఏచూరి భాదాకరమని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు(మార్క్సస్టు) పార్టీ ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఢిల్లీలో మృతిచెందడంతో ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఢిల్లీలో జేఎన్‌యు యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి దశలో ఉద్యమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఎన్నో సేవలు అందించారన్నారు. సిపిఎం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారని ఏచూరి మృతి సిపిఎం పార్టీకే కాక వామపక్ష ఉద్యమానికి కూడా తీరనిలోటు అన్నారు. అనంతరం ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

**-175 మందికి కంటి పరీక్షలు**

**వెలుగోడు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో ఉన్న రోఖీయాబి దర్గా అవరణలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉస్మానియా ముస్లీం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతిరాం ఐ హాస్పిటల్ (కర్నూలు) సౌజన్యంతో నిర్వహించిన ఈకంటి వైద్యశిబిరాన్ని అంజుమన్ కమిటీ పెద్దలు మొమిన్ రసూల్, ముల్లా షబ్బీర్ అహమ్మద్, ఇదాయత్ అలీఖాన్, టైలర్ సయ్యద్, గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈశిబిరానికి 175 మంది హాజరయి కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో 30 మందికి శుక్లంల అపరేషన్ చేయాల్సి ఉంటుందని వైద్యులు నిర్ణయించారు. ఎంపిక చేసిన 30 మంది రోగులను శాంతిరం ఐ హాస్పిటల్ (కర్నూలు)కి ప్రత్యేక వాహనంలో తరలించి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యసేవలు అందిస్తున్న శాంతిరాం ఐ ఆసుపత్రి(కర్నూలు) బృందాన్ని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో శాంతిరాం ఐ హాస్పిటల్ (కర్నూలు) సిబ్బంది డా.శేఖర్, కో-ఆర్డినేటర్ నాగార్జున, అంజుమన్ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం

**-ఎస్‌డిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్లా బేగ్**



**వెలుగోడు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వక్ఫ్ చట్ట సరవణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని తక్షణమే సవరణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఎస్‌డిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా బేగ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తు ఆయన మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్థలాల నుండి వచ్చిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి ఉపయోగించడానికి ఉద్దేశించిన వక్ఫ్‌బోర్డును నిర్వీర్యం చేస్తు వక్ఫ్ ఆస్తులపై కలెక్టర్లుకు విచక్షణాధికారాలు ఇస్తు సవరణ చేయడం సరికాదన్నారు. ఎలాంటి అధ్యాయనం లేకుండా ఈ చట్ట సవరణకు పూనుకుందని వివరించారు. గతంలో వక్ఫ్‌కు ఏవరైనా దానం చేయవచ్చని ఇప్పుడు ముస్లీంలు మాత్రమే చేయాలని చెప్పడం తగదన్నారు. వక్ఫ్‌బోర్డులో ముస్లీంయేతరులను కూడ చేర్చడానికి వీలుగా సవరణ చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లీంల హక్కులను హరిస్తుందని చివరికి ముస్లీంల ఆస్తి వక్ఫ్‌ను వక్ఫ్‌లో ట్రిబ్యునల్‌కు వున్న అధికారాలను లాక్కోవడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు. ట్రిబ్యునల్ అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నారని వక్ఫ్‌యాక్టును నిర్వీర్యం చేయడానికి ఈసవరణ చేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా వక్ఫ్‌కు ఉన్న 9.4 లక్షల ఎకరాల భూములను కార్పొరేట్లకు అప్పగించాలని చుసో ౦దని దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వక్ఫ్ చట్ట సవరణపై రాష్ట్రాల అభిప్రాయం తీసుకోలేదని ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమని వివరించారు.

# వినాయక నిమజ్జనంలో పోలీస్ సేవలకు ఘన సన్మానం

: ఆత్మకూరు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డిఎస్పి రామాంజి నాయక్ కు ఘన సన్మానం
: వినాయక ఉత్సవాలకు సహకరించిన పోలీస్ శాఖకు ప్రత్యేక అభినందనలు



**ఆత్మకూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** వినాయక పండుగను పురస్కరించుకొని నిమజ్జనం వేడుకల్లో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని ఆత్మకూరు వినాయక ఉత్సవ కమిటీ నాయకులు గరుడాద్రి సత్యనారాయణ శర్మ ప్రముఖ న్యాయవాది సుదర్శన్ ఆర్యవైశ్య యువ నాయకులు శేగు కిరణ్ కుమార్ మారం భానుమూర్తి వంగాల భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ ఆవుల రెడ్డి శ్రీధర్ గుప్తాలు పేర్కొన్నారు గురువారం పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పి రామంజి నాయక్ ను మర్యాదపూర్వకంగా ఉత్సవ కమిటీ సభ్యులు శాలువలు పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ వినాయక నిమజ్జన వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహాయ సహకారాలు అందించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సమాజంలో జరిగే సాంప్రదాయ పండుగలను సోదర భావంతో అన్ని సామాజిక ప్రజలు కలిసి మెలిసి చేసుకునే విధంగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వివరించారు పోలీస్ శాఖను గౌరవించిన కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు

## వరద బాధితుల విరాళాలకు టిడిపి నాయకుల నుండి విశేష స్పందన..

– వ్యక్తిగతంగా విరాళాలు అందిస్తున్న టిడిపి నాయకులు

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**



విజయవాడ వరద బాధితులకు పెద్దకడుబూరు మండల టిడిపి నాయకుల నుండి స్వీకరిస్తున్న విరాళాలకు విశేష స్పందన వస్తుంది. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి పిలుపుమేరకు గత రెండ్రోజులుగా ఆయా గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు వ్యక్తిగతంగా విరాళాలు అందిస్తున్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి వరద బాధితులకు రూ.20వేలు విరాళం అందచేశారు. అలాగే జాలవాడి గ్రామానికి చెందిన టిడిపి నేతలు ముక్కన్న, కమ్మగిరి ముక్కరన్న, చిన్నన్న తదితరులు రూ.17,121లు విరాళం ఇచ్చారు. చిన్నకడుబూరు టిడిపి నాయకులు ఎంజి నరసన్న రూ.5వేలు, హెచ్ మురవని టిడిపి నాయకులు సత్యగౌడ్ రూ.5వేలు, యోహాన్ రూ.5వేలు, రామలింగడు రూ.5వేలు, రాగిమాన్ దొడ్డి రాముడు రూ.5వేలు, దొడ్డిమేకల నరసింహారెడ్డి రూ.4వేలు, చిన్నతుంబళం వీరేష్‌గౌడ్ రూ.3వేలు, పెద్దకడుబూరు ఉప్పర గోవిందు శరణప్ప రూ.5వేలు, మాజీ సర్పంచ్ నరసన్న రూ.3వేలు, తలారి అంజి రూ.2వేలు, మెట్రు ఈరన్న రూ.1100లు, దొడ్డిమేకల ప్రతాపరెడ్డి రూ.2వేలు, అయ్యప్ప రూ.2వేలు, చిన్నకడుబూరు బ్రోకర్ లక్ష్మన్న రూ.2వేలు, నౌలకల్ నాగేష్ రూ.2వేలు, గవిగట్టు మంజునాథ్ రూ.2వేలు, హనుమాపురం రంగన్న రూ.2వేలు చొప్పున విరాళాలు రమాకాంత్‌రెడ్డికి అందచేశారు. ఒక్క పిలుపుతో స్పందించి విరాళాలు ఇచ్చిన గ్రామ టిడిపి నాయకులకు రమాకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ప్రతిఒక్కరు విజయవాడ వరద బాధితులకు చేతనైనంత సహాయం చేయాలని ఆయన కోరారు. వీరు కాక ఇంకా కొంతమంది టిడిపి నాయకులు వారికి తోచిన విరాళాలను అందించారన్నారు. వ్యక్తిగత విరాళాలతో పాటు గ్రామాల్లో ఆయా గ్రామాల టిడిపి నాయకులు జోలిపట్టి ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విశ్వనారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**ఆదోని, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వరద బాధితులకు అండగా నిలిచిన విశ్వనారాయణ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అభినందించారు. రెండోరోజు గురువారం విశ్వనారాయణ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనలాగే కళాశాల విద్యార్థులు విరాళాలు సేకరించడం హర్షించదగ్గ విషయమన్నారు. బుడమేరు, విజయవాడ, గుంటూరు ప్రాంతంలో వరద ముంపుతో ప్రజలు ఇబ్బంది పడటం తమను తీవ్రంగా కలచివేసిందని అందుకే వరద బాధితుల సహాయార్థం కొరకు కళాశాల నుండి పట్టణంలోని బైపాస్ వరకు నర్సింగ్ మరియు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విద్యార్థులు ప్రతి దుకాణం, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సహాయం అర్థించడంపై హర్షం వ్యక్తం చేశారు. సేకరించిన విరాళం మొత్తాన్ని కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున ఎమ్మెల్యే పార్థసారథికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి



**నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నంద్యాల మండలంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.వి.మురళీకృష్ణ గురువారం అకస్మిక తనిఖీలు చేశారు. అందులో భాగంగా మురళీ ఎంటర్‌ప్రైజెస్ మరియు హర్షిత ఎంటర్‌ప్రైజెస్ దుకాణాలలో పత్రాలు, రిజిష్టర్లు, బిల్ బుక్స్ మరియు నిలువలు పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్ మరియు గ్రౌండ్ నిలువల వ్యవత్యాసం ఉన్నందున సుమారు రూ.23.55 లక్షల విలువ చేసే ఫర్టిలైజర్స్ కు సంభంధించి అమ్మకాలు నిలుపదల చేశారు. అనంతరం ఆయన మాటాల్డఉతు కంపెనీ ప్రతినిధులు మరియు హోల్‌సేల్ దుకాణం మరియు రిటైల్ దుకాణం యజమానులు రైతులకు ఎరువుల కొరత రాకుండా సక్రమంగా సరఫరా చేయాలని అలాగే నిలువలు సమానంగా ఉండేలా చూడాలని సూచించారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని, ఎరువులు కొన్న ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని, డీలర్లు అందరు ఎఫ్‌సిఓ 1986 కి అనుగుణంగా వ్యాపారం చేయాలని అలా కాకుండా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ డి.రాజశేఖర్, మండల ఏఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎవ్వరికీ రిజిస్టర్ చేయించరాదు..!

– ఆలూరు మండల ఉపాధ్యాయ బృందం

**ఆలూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో ఉపాధ్యాయులందరు కలిసి సర్వేనంబర్ 755ఐ నందు ప్లాట్లు వేయడం జరిగిందని ఈ ప్లాట్లు ఎవ్వరికీ రిజిస్టర్ చేయరాదని ఆలూరు సబ్ రిజిస్టర్‌ను ఆలూరు ఉపాధ్యాయ బృందం కోరారు. గురువారం ఆలూరు సబ్ రిజిస్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనంబర్ 755ఐ, 755కె, 755ఎన్, 755జి, 755హెచ్2, 756 నందు ప్లాట్లు వేయడం జరిగిందని ఈ ప్లాట్లలో ఒక ప్లాటు ఉపాధ్యాయుల రీడింగ్ రూం కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఈ ప్లాటును ఎవ్వరు కొనడానికి, అమ్మడానికి వీలులేదని కానీ ఈ ప్లాటును ఎస్ బాబాసాహెబ్ అనే రిటైర్డ్ ఉపాధ్యాయుడు అమ్మడానికి ప్రయత్నం చేశాడన్నారు. ఇందులో ఐదుమంది కమిటీ సభ్యులు ఉన్నా వారి ప్రమేయం లేకుండా బాబాసాహెబ్ ఒక్కడే అమ్మడానికి ప్రయత్నించాడని తెలిపారు. ఈ ప్లాటును ఎవరైనా ఎవరైనా రిజిస్టర్ చేయించుకొనుటకు వచ్చినచో ఈ ప్లాటును ఎవ్వరికీ రిజిస్టర్ చేయించరాదని వారు కోరారు.

## రాష్ట్రానికి జగన్‌విఘ్నాలు తొలగిపోవాలి

– మంత్రి, ఫరూక్, యంపి శబరిలు

**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి**





రాష్ట్రానికిఒ పట్టిన జగన్ విఘ్నాలు తొలగి పోవాలని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండిఫరూక్, యంపి బైరెడ్డి శబరిలు అన్నారు. వినాయక నిమజ్జనము ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించగా భవనాశి సోదరులు మంత్రి, ఫరూక్, యంపి శబరిని ఘనంగా సన్మానించారు. నంద్యాల స్థానిక గాందీ చౌక్‌లో భవనాశి సోదరులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి యంపిలు పాల్గొన్నారు. ఈసందర్భముగా వారికి ఇద్దరికి బవనాశిజులెర్స్ తరుపున సన్మానము చేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ నంద్యాలప్రతి సంవత్సరము లాగనే ఈ సంవత్సరము కూడా గణేస్ ఉత్సవ నిమజ్జనోత్సవ కార్యక్రమము చాలా ఘనంగా నిర్వహించడము జరగిందన్నారు. అలాగే 74 సంవత్సరల వయస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాబివృద్ధి కోసం ప్రజల కష్టాలు తీర్చడానికి నవ యువకుడిలాగా శ్రమిస్తున్నారని అయనకు బోజ్జగణపయ్య మరింత శక్తిని ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్టట కార్యదర్శులు రామచంద్రరావు, తులవిరెడ్డి, గోపిశెట్టినరసింహారావు, రామకృష్ణ విద్యాసంస్థల అదినేత గడ్డంరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి గారి మరణం మార్క్సిస్టు పార్టీకి తీరని లోటు : సిపిఎం



**నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ఇటీవల నిమోనియాతో హాస్పిటల్లో చేరి ఈరోజు మరణించడం మార్చిస్ట్ పార్టీకి, లౌకిక ప్రజాస్వామ్యానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యాలయం నందు జెండాను అవనతం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం సీనియర్ నాయకులు తోట మద్దులు, శ్రీనివాసమూర్తి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ నాయకులు వీరసేన, జె వి వి జిల్లా నాయకులు రామరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్ లు పాల్గొని సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ 72 సంవత్సరాల సితారాం ఈరోజు ఢిల్లీలో ఎయిమ్స్ హాస్పిటల్ లో మరణించారని ఆయన మృతి దేశ వ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు మరియు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని వారన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరిగా మన్ననలు పొందారని వారన్నారు. సీతారాంఏచూరి మార్క్సిస్టు మేధావి. దేశంలో కార్మిక కర్షక రాజస్థాపన కొరకు, దోపిడికి గురైనటువంటి ప్రజలందరినీ సమీకరించే విధంగా ఉద్యమాలు నిర్వహించారని వారు అన్నారు. విద్యార్థి దశలోనే అత్యున్నత విద్యాభ్యాసం చేశారని, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో పట్టాపుచ్చుకు నారు. ఎస్ఎఫ్ఐ గా యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఉంటూ ఎమర్జెన్సీ సమయంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ఆమె ముందరనే ఆందోళన చేసి జైలు పాలు అయినటువంటి విప్లవ నాయకుడని వారన్నారు. తెలుగు ప్రజలకు అత్యంత ఆప్తుడు..
తెలుగు రాష్ట్రాల్లో జరిగేటువంటి అన్ని రకాల ఉద్యమాల్లో పాలుపంచుకుంటూ కార్యకర్తల పట్ల స్నేహపూర్వ కంగా వ్యవహరిస్తూ అందరి మన్ననలు పొందారని వారన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తూ ప్రతిపక్ష పార్టీలను కలుపుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులు అందరిని కలుపుతూ దేశంలో ఉద్యమాలు నడిపారని వారన్నారు. దేశంలో ఎటువంటి క్లిష్ట సమస్య ఎదురైన ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా సీతారామసూరి గారిని వారి అభిప్రాయాన్ని తీసుకునే వారిని వారన్నారు. ఏ సమస్య అయినా లోతైన విశ్లేషణలు చేస్తూ సమస్య పరిష్కారం కొరకు కృషి చేశారని వారు అన్నారు వారి మరణం సిపిఎం పార్టీకి పేద ప్రజలకు కార్మిక వర్గానికి తీరని లోటని లౌకిక తత్వానికి గట్టిగా నిలబడి పోరాడేటువంటి శక్తులకు తీరనిలోటని వారి మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తూ సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద జండా అవనతం చేశారు.

## ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కారించాలి



**నందికొట్కూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
ప్రజల నుండి ఎటువంటి అర్జీలు వచ్చిన నిభంధనల మేరకు తక్షణమే పరిష్కారించాలని మున్సిపల్ కమీషనర్ బేబి తెలిపారు. గురువారం కమీషనర్ పట్టణంలోని నాలుగు సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సంధర్భంగా ఆమె రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతు సచివాలయ సిబ్బంది ప్రధానంగా సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చిన ప్రజలను గౌరవించి మీ పరిధిలో చేయాల్సిన పనులను వెంటనే పరిష్కారించాలన్నారు. ఎవరి సచివాలయ పరిధిలో వారు శానిటేషన్ ఇబ్బంది లేకుండా చూడాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కమీషనర్ హెచ్చరించారు.

## తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే పౌష్టిక అహరం తీసుకోవాలి



**నందికొట్కూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే తప్పని సరిగా అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని సి.డి.పి.ఓ.కోటేశ్వరీ, మున్సిపల్ కమీషనర్ బేబి తెలిపారు. గురువారం స్తానిక జైకిసాన్ పార్కులో శిశుసంక్షేమ శాఖ(ఐసిడియస్ ప్రాజెక్టు), మెప్మా ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించి పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేసి గర్భిణీలకు అవగామాన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు మంచి పౌషికాహారం అంధిస్తున్నదని, స్తానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ కాన్పులు జరిగేందుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని కావున గర్భిణాలకు దీనిపై అవగామాన కలిగించాలని ఆశా వర్కర్లకు, సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా టి.యం.సి.శాంతకుమారి, మున్సిపల్ కమీషనర్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు అబ్దుల్‌రవూఫ్, లాలుప్రసాద్, వి.ఆర్.శ్రీను, మెప్మా అర్పిలు, ఓ.బి.లు, ఐసిడియస్ సిబ్బంది, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు యువకుడు యు-23 ఆసియా బీచ్ సెపక్‌తక్ర చాంపియన్ షిప్‌కు ఎంపిక

**ఆలూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**



ఆలూరు గ్రామానికి చెందిన బసవరాజు, సరస్వతమ్మ దంపతులకు చెందిన కురువ మధు అనే యువకుడు యు–23 ఆసియా బీచ్ సెపక్‌తక్ర క్రీడా చాంపియన్ షిప్‌కు ఎంపికైనట్లు సెపక్‌తక్ర ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. గురువారం ఎంపికైన క్రీడాకారుడు కురువ మధు మాట్లాడుతూ యు–23ఆసియా బీచ్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనందుకు హర్షం వ్యక్తం చేశాడు. ఈ నెల 18వ తేదీ నుండి 23వరకు చైనాలోని కింగ్ డావాలో జరిగే చాంపియన్‌షిప్‌లో ఆడుతున్నట్లు తెలిపారు. దీంతో స్నేహితులు, బంధుమిత్రులు మధును అభినందించారు.

## భర్త, అత్త, మామలపై కేసు నమోదు

**గడివేముల, సెప్టెంబర్12, ప్రభాతవార్త;** మగపిల్లవాడు సంతానం కాలేదని నిత్యం భార్యను వేధిస్తున్న భర్త, అతడి తల్లిదండ్రులపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామానికి చెందిన చాకరాజు వేముల నగేష్, ఆయన చెల్లెలు రమాదేవిని 14 యేళ్ల క్రితం గడిగరేవుల గ్రామానికి చెందిన రామచంద్రుడు అలియాస్ టీచర్ రామచంద్రుడు కుమారుడైన మండల బసవరాజుకు ఇచ్చి వివాహం చేశారు. వివాహమైన కొన్ని రోజుల వరకు రమాదేవిని బాగా చూసుకున్నారని, ఆ తర్వాత వారికి హరిప్రియ అనే కుమార్తె జన్మించింది. ఆ తర్వాత నుంచి కొడుకు పుట్టలేదని, రమాదేవిని శారీరకంగా, మానసికంగా వేధిస్తూ ఉండేవారు. బసవరాజుకు, బసవరాజు తల్లి జయలక్ష్మి, తండ్రి టీచర్ చంద్రుడు వత్తాసు పలుకుతూ రమాదేవిని వేధింస్తూ వచ్చారన్నారు. ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయంలో భర్త బసవరాజు తన భార్య రమాదేవిపై రోకలి బండ తీసుకొని కుడి మోకాలు, కుడి పాదంపై కట్టి రక్తగాయం చేశాడు. అడ్డు వచ్చిన కుమార్తె హరిప్రియను కూడా కొట్టాడు. చాకరాజు వేముల నగేష్, ఆయన చెల్లెలు రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి తెలిపారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు..

**దేవనకొండ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నర్సారావులు గురువారం ఓ ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితులైన కామ్రేడ్ సీతారాం ఏచూరి జాతీయ స్థాయికి ఎదిగి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. శ్రామిక ప్రజల వాణిని పార్లమెంట్‌లో బయట సమర్థవంతంగా వినిపించారని పేర్కొన్నారు. వామపక్ష, లౌకిక శక్తుల ఐక్యతకు విశేష కృషి చేసి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎస్‌డిఆర్ఇఎం స్కూల్ చైర్మన్ కొండారెడ్డి లక్ష విరాళం



**నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వరద భాధితుల సహాయార్థం వేంకటేశ్వరపురం గ్రామ ఎస్‌డిఆర్ఇయం స్కూల్ చైర్మన్ కొండారెడ్డి గురువారం కలెక్టర్ చాంబర్‌లో సి.ఎం.రిలీఫ్ ఫండ్‌కు లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ జి.రాజకుమారి గణియా కు అందజేశారు. అలాగే ఉయ్యాలవాడ మండలం బొడెమ్మ నూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు వరద భాదితుల సహాయార్థం రూ.11 వేల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు.

## మెరుగైన బ్యాంకు సేవలు పొందవచ్చు..!

:– సిఎస్‌పి డిస్టిక్ మేనేజర్ వీరప్రసాద్



**ఆలూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** గ్రామంలోని మెరుగైన బ్యాంకు సేవలు పొందవచ్చని సిఎస్‌పి డిస్టిక్ మేనేజర్ వీరప్రసాద్ అన్నారు. గురువారం ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి కొట్టాల గ్రామంలో ఎస్‌బిఐ కస్టమర్ సర్వీసు పాయింట్‌ను మేనేజర్ వీరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో స్టేట్ బ్యాంకు సేవలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌పి పాయింట్ నిర్వాహకులు సుజాత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లబ్దిదారులకు నోటీసులు జారీ

**మద్దికెర, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో గత ప్రభుత్వ హయాంలో నవరత్నాలు–పేదలందరికి ఇళ్లులో భాగంగా పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టని ఇళ్లకు గురువారం గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి నోటీసులు అందచేయడం జరిగింది. 20రోజుల్లోపు ఎలాంటి నిర్మాణాలు ప్రారంభించని పట్టాలను రద్దు చేయమని జిల్లా ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చాయని వారు తెలిపారు.

## 20న మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

**పత్తికొండ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

ఈ నెల 20వ తేదీన శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాలబాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి రమేష్‌బాబు ఆద్వర్యంలో మండల స్కూల్ గేమ్స్ నిర్వహణపై వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ క్రీడలకు మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, గురుకుల, కెజీబివి, ఏపి మోడల్ స్కూల్‌తో పాటు ప్రైవేటు పాఠశాలల్లో 6నుండి10వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. అండర్–14, అండర్–17 విభాగాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగ, చెస్, షటిల్, బ్యాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ క్రీడల నందు టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని పత్తికొండ స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ పిడి ఆగోల రాజేష్ తెలిపారు. ముఖ్యంగా కబడ్డీ క్రీడలో పాల్గొనే క్రీడాకారులు అండర్–14విభాగంలో బాలురు 51కేజీలు, బాలికలు 48కేజీలు, అండర్–17 విభాగంలో బాలురు 55కేజీలు, బాలికలు 55కేజీలు మించి ఉండరాదని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే పత్తికొండ నియోజకవర్గస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారన్నారు. ఫుట్‌బాల్, క్రికెట్, త్రోబాల్, సాఫ్ట్‌బాల్ వంటి క్రీడలు ఈ నెల చివరి వారం కర్నూలు నందు నేరుగా జిల్లా స్థాయి సెలక్షన్ విధానంలో జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా పాఠశాలల హెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయుల సంతకంతో కూడిన ధృవపత్రాలు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్, హనుమంతమ్మ, రుక్మిణి, రజియాబాను, దేవి బాయి, మధుబాబు, రాజశేఖర్, సునీల్‌కుమార్, గీతా, తులసి, మక్తుమ్ వలి, సుధాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అధిక వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** అధికవర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు దాసులు డిమాండ్ చేశారు. వారు గురువారం శివపురం గ్రామ సచివాలయం నందు గ్రామ పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈసంవత్సరం కూడ వేల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసిన అధికవర్షాలకు పంటలన్ని దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇస్తామన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై మూడు నెలలైనా ఎలాంటి సహాయం అందించలేదున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలని, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టె జీఓనం.22ను రద్దుచేసి ఉచిత కరెంటు ఇవ్వాలని, భూయజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాగన్న, స్వామినాథం, స్వాములు, ఇమ్మానుయేలు, పాపన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక నోటీసులకు ప్రత్యుత్తరం సమర్పించిన వైసీపీ

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** కర్నూలు నగరం స్థానిక 5 రహదారుల కూడలి నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టారని ఈఏడాది జూలై 16న నగర పాలక నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. న్యాయస్థానాల తీర్పుల నడుమ ఇప్పటికే పలుమార్లు నగర పాలక అధికారులకు ప్రత్యుత్తర పత్రాలు సమర్పించిన వైఎస్సార్‌సీపీ తాజాగా గురువారం పలు అంశాలతో కూడిన ఉప ప్రత్యుత్తర పత్రాలను నగరపాలక కార్యాలయంలో మేనేజరు చిన్నరాముడుకు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి అందజేశారు.




**IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE ::ANANTAPURAMU**
**O.S. No.73/2016**
BETWEEN:
G.Lakshmi Devi & Others ..Plaintiffs
AND
G.Thippanna and Others ...Defendants
**SUMMONS TO THE DEFENDANTS No. 30,& 31**
To:
**1.** K.Sarojamma, W/o.Yerriswamy, R/o Beldona Village, Chippagiri Mandal, Kurnool District. (D-30)
**2.** M.Vasanthamma, W/o M.Jagannath, R/o. Marmanudoddi Village, Adoni Mandal, Kurnool District. (D-31)
పైన తెలిపిన దావాలో మీ హాజరు నిమిత్తము కోర్టు వారు 25-09-2024వ తేదీన వాయిదా వేసినారు. ఈ విషయము మీకు తెలియజేయుటకు పేపర్ పబ్లికేషన్ ద్వారా ఈ నోటీసు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది. కావున 25-09-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వతహాగా కానీ లేక వకీలు ద్వారా కానీ హాజరయ్యి మీ అభ్యంతరములు తెలియపర్చుకోవలెను. లేని యెడల సదరు దావాను కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వు మేరకు
ఇట్లు:
శ్రీ పి.గురుప్రసాద్, శ్రీ ఎం.నాగశ్యామ్ కిరణ్
అడ్వకేట్స్, అనంతపురం.

# నల్లమలలో మావోయిస్టుల పేరుతో... జోరుగా దందాలు...!?

: ప్రముఖ విద్యా సంస్థలు, రియల్ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ ముఖ్య నేతలే టార్గెట్

: నకిలీ మావోయిస్టుల లేక నిజమైన మావోయిస్టులేన

: మాజీ మావోయిస్టు సానుబూతి పరుల పనేనా

: భయందోళనకు గురవుతున్న ఆత్మకూరు ప్రాంత ప్రజలు

: కోల్పోయిన ఉనికి మావోయిస్టులు మళ్లీ చాటుకుంటున్నారా

**ఆత్మకూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ఒక్కప్పుడు నల్లమలలో మావోయిస్టుల పేర్లు చెబుతునే రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి చేసే అక్రమార్కులకు దడల్ పుటేది. అయితే కంప్యూటర్ యుగం మారడంతో మావోయిస్టుల ఉనికి కోల్పోయిన విషయం అందరికి తెలిసిందే. గత కొన్ని సంవత్సరాల నుంచి నల్లమల అటవీప్రాంతంలో మావోయిస్టు అనే పేరు లేకుండా పోయిందని చెప్పవచ్చు. మళ్లీ తెరపైకి మావోయిస్టుల పేరుతో ఆత్మకూరు పట్టణంలో జోరుగా దందాలు కొనసాగిస్తున్నారంటూ పలువురు రియల్ఎస్టేట్ వ్యాపారులు, విద్యా సంస్థల యాజమాన్యలు ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యమైన రాజకీయ పార్టీల నేతలను టార్గెట్ చేస్తూ మా దళానికి లక్షలో విరాళాలు ఇవా ల్లంటూ చరవాణి ద్వారా మాట్లాడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలో ఏనాడో మావోయిస్టుల ఉనికి కోల్పోయిన విషయం అందరికి తెలసిందే. కొందరు సానుబూతి పరులు మాకు ఎందుకని తమ కుటుంబాలతో జీవనం కొనసాగిస్తున్నారు. గత మూడు నెలల నుంచి ఆత్మకూరు పట్టణంలో మళ్లీ మావోయిస్టుల పేరుతో జోరుగా దందా కొనసాగిస్తున్న తీరుపై కొందరు వ్యాపారులు, విద్యా సంస్థల ఆదినేతలు ప్రముఖ రాజకీయ నాయకులు, భయందోళనలకు గురవుతున్నారు. ఏదిఏమైన్నప్పటికి నకిలీ మావోయిస్టుల లేక నిజమైన మావోయిస్టుల అనే విషయాని తెలాల్సిన విషయం అధికారులపైన ఉందని పలువురు ప్రజలు మాట్లాడుకోవడం విశేషం. నల్లమలలో ఒక్కప్పుడు మహనంది దళం, భవనాశి దళంతో పాటు మరికొన్ని దళాలు ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మావోయిస్టుల చరిత్ర నల్లమలకే దక్కిందని చెప్పవచ్చు. కాలక్రమం మారుతున్న తరుణంలో మావోయిస్టుల ఉనికి కోల్పోయిన్నప్పటికి కొందరు నకిలి మావోయిస్టులు ప్రజల నుంచి దోపిడి చేసేందుకు మావోయిస్టును పేరులను వాడుకుంటూ ప్రజలను వ్యాపారులను భయందోళనకు గురి చేస్తుండడం గమనార్హం. ఇప్పటికైన అధికార యంత్రాంగం స్పందించి ఇలాంటి ఆకతాయి నకిలీ మావోయిస్టుల భరతం పట్టాలని పలువురు ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

**ఈ విషయంపై ఆత్మకూరు పోలీసు సబ్డివిజన్ అధికారి రామాంజి నాయక్ను ప్రభాతవార్త వివరణ కోరగా...** నల్లమలలో మావోయిస్టుల ఉనికి కోల్పోయి ఎన్నో సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు. కొందరు ఆకతాయిలు, నకిలీలు మావోయిస్టుల పేరుతో దందాలు చేస్తున్నారనే విషయంపై మాకు ఎలాంటి సమాచారం లేదని వివరించారు. ఒకవేళ మావోయిస్టులమని చెప్పి దందాలు చేస్తే ప్రజలు ఆదైర్య పడకుండా నేరుగా పోలీసుల దృష్టికి తీసుకరావాలని వివరించారు. ఎవరైన డబ్బుకోసం మావోయిస్టులమని భయబ్రాంతులకు గురి చేస్తే పోలీసులను ఆశ్రయించాలని వివరించారు.

# దేశ ప్రతిష్టను దెబ్బతీసేవారు.. దేశద్రోహులే..!




**కర్నూలు విద్య, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** స్వదేశస్థులు విదేశాలలో దేశ ప్రతిష్టను దెబ్బతీసేవారు దేశద్రోహులేనని భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. గురువారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్లోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో నగరూరు మాట్లాడుతూ స్వదేశీ నేత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటు భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాగా జరగలేదని లోక్ సభలో వివాదాస్పద వ్యాఖ్యాలు చేయడమే కాక అటు ఆమెరికాలో సిక్కులను ఆత్మగౌరవం కించపరిచేలాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై చిన్నచూపుతో మాట్లాడడం బాధకరమన్నారు. వాషింగ్టన్లో భారత్ భూభాగాన్ని చైనా ఆక్రమించిన ప్రధాని మోడీ మాట్లాడడం లేదని రాహుల్ చెప్పడం వెనక అంతర్యం ఏమిటని నగరూరు రాఘవేంద్ర ప్రశ్నించారు. ఇండియా కూటమి పాలించిన కాలమంతా భద్రతలేని భారత సమాజాన్ని చేశారన్నారు. ఇండియా కూటమి పాలిస్తున్న రాష్ట్రాల్లో అల్లర్లకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈకార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్, వెంకటేష్, శివ శెట్టి, గోపాల్, శ్రీను, శివ పాల్గొన్నారు.

## లోకాయుక్త సంస్థ నందు 1321 ఫిర్యాదులు నమోదు

**– లోకాయుక్త చీఫ్ జస్టిస్ పి లక్ష్మణరెడ్డి**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** లోకాయుక్త సంస్థ నందు 1321 ఫిర్యాదులు నమోదు అయినట్లు జస్టిస్పి లక్ష్మణరెడ్డి తెలిపారు. గురువారం లోకాయుక్త కార్యాలయంలో చీఫ్ జస్టిస్ పి లక్ష్మణరెడ్డి పదవీ విరమణ సందర్భంగా పాత్రికేయులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ 18-04-2022న ప్రారంభించడం జరిగిందని అప్పటి నుండి ఈరోజు వరకు లోకాయుక్త సంస్థ నందు 1321 ఫిర్యాదులు నమోదు అయ్యాయని తెలిపారు. లోకాయుక్తగా పదవికాలం ఈనెల 14న పూర్తికావడం చేత ఆదివారం నుండి లోకాయుక్త విధులను ఉప లోకాయుక్త పి రజని నిర్వహిస్తారని తెలిపారు. 1972 నుంచి ప్రముఖ న్యాయవాద వృత్తికి పునాది వేసుకున్నానని కడప జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన పేరు నమోదు చేసుకొని చిత్తశుద్ధి మరియు న్యాయపరమైన శ్రేష్టతో న్యాయవాదిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి ప్రస్తుతం లోకాయుక్త చీఫ్ జస్టిస్గా విధులు నిర్వహిస్తు శనివారం 14-09-2024న పదవీకాలం ముగియనున్నందు పదవీ విరమణ చేయడం జరుగుతుందన్నారు. లోకాయుక్త ద్వారా చట్టవిరుద్ధమైన కార్యకర్తలకు వ్యతిరేకంగా క్రియాశీలక చర్యలు కూడ తీసుకున్నారని వృద్ధులకు, పిల్లలకు సంబంధించిన కేసులను అందరికి న్యాయం చేసే విధంగా ఎన్నో పరిష్కారాలు చేశారని జస్టిస్ తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల యొక్క చట్టబద్ధమైన వారసులకు సంబంధిత పవర్ కార్పొరేషన్ వారు ఎక్స్గ్రేషియా చెల్లించేవిధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయడం జరిగిందన్నారు. దుర్వినియోగమైన సొమ్ములను ప్రభుత్వ ఖజానాలకు జమచేసే విధంగా ఎన్నో కేసులను పరిష్కరించడం జరిగిందని చీఫ్ జస్టిస్ పి లక్ష్మణ్రెడ్డి తెలిపారు.

## క్లోరినేషన్ చేసిన నీటివాడకముపై అవగాహన పెంచండి



**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లా అళ్లగడ్డ పట్టణంలోని ప్రాదమిక అరోగ్య కేంద్రము పరిదిలో ఉన్న గ్రామాల్లో ప్రజలకు క్లోరినేషన్ చేసిన నీటనివాడకముపై అవగామన కల్పించాలని డియంహెచ్ఓ వెంకటరమణ సూచించారు. బుదవారము అళ్లగడ్డ ప్రాదమిక అరోగ్య కేంద్రమ పరిదిలో ఉన్న పడకండ్ల,దొమ్మరకాలనీ, కుప్ తాండ మరియు తోమ్మన్డ వీదినందు గలఇండళ్లను అకస్మికంగా తనికీ చేశారు. అక్కడవాంతతులు విరేచనాలు ప్రబలకుండా పటిష్టమైన చర్యులు చేపట్టవలెనని ప్రాదమిక అరోగ్యకేంద్రము వైద్యాదికారి సచివాలయ అరోగ్యకార్యకర్తలకు అదేశాలు జారీ చేశారు. అలాగే సురక్షితమైన మంచినీటిని క్లోరినేషన్ చేయించి వాటిని తాగే విదముగా వారిలో చైతన్యము తీసుకురావాలని చెప్పారు. అలాగే కాచి చల్లారి ఓచన మరియు వడబోసిన నీటిని మాత్రమే తాగించేలా చూడాలని అవిదముగా వారికి అవగాహణ కల్పించాలని చెప్పారు. అలాగే ఇతర లైన్ డిపార్మెంటు తో సమన్వయము చేసుకుని వాంతులతు మరియు విరేచనాలు ప్రభలకుండా పట్టిష్టమైన చర్యలు చేపట్టాని లేనిచో కఠిన చ్యలు తీసుకోవడము జరుగుతుందని హెచ్చరించారు. వాంతులు విరుచనాలు ప్రాంతాల్లోమెడికల క్యాంపులను క ఒడెక్టు చేయవలెలనిన అదేశాలు జారీ చేశారు.

## ప్రమోషన్ వెళుతున్న అడిషినల్ ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు




**నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లా స్పెషల్ బ్రాంచ్ డియస్పీ జె.వి.సంతోష్ పదోన్నతిపై పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్గా బదిలిపై ఆయన ఆత్మీయ వీడ్కోల సమావేశం ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో బదిలిపై వెళుతున్న డిఎస్పీని పోలీసు అధికారులు పూలమాలలు, దుశ్శాలువతో సన్మాంచారు. రెండు ఏళ్ళుగా ఆయన జిల్లా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్బాబు, ఆళ్ళగడ్డ డిఎస్పీ రవికుమార్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, డోన్ డిఎస్పీ శ్రీనువాసులు, ఎస్.బి.సి.ఐ. ఎరిషావలి, మోహన్రెడ్డి, సి.ఐ. ఇస్మాయిల్ , మల్లికార్జునగుప్తా, సూర్యమౌళి, వేంకటేశ్వరరావు, ప్రియతమ్రెడ్డి, వంశీధర్, చంద్రబాబునాయుడు, విజయబాస్కర్, రమేష్కుమార్, ఆర్ఐలు మంజునాథ్, శ్రీనువాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ,సహకారాలు అందించాలి

**- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి దంపతులు**



**ఆలూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త** ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి దంపతులు మంత్రి టిజీ భరత్, తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలను కోరారు. గురువారం జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంగళగిరి నందు రాష్ట్ర పరిశ్రమలు, కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజీ భరత్, తెదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలను తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై పలు విషయాలను మంత్రి టిజీ భరత్తో చర్చించినట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని వైకుంఠం దంపతులు కోరారు.

## విద్యుత్ కార్యాలయంలో చిరుద్యోగి ఠీవి..!



**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి** ప్రభుత్వం ఉద్యోగి అంటే ఎలా ఉండాలో అందిరి తెలుసు కాని ఇక్కడి కాంట్రాక్టు పద్దతిలో విదులు నిర్వహిస్తున్న ఓ చిన్న విద్యుత్ ఉద్యోగి ఏకంగా తన కార్యాలయంలో కూర్చీపై రెండు కాల్లు పెట్టి తన ఠీవిని దర్పాన్ని ప్రదర్శిస్తున్న వైనము బుదవారము చోటు చేసుకుంది. నంద్యాల పట్టణంలోని అత్మకూరు బస్టాండు ఏరియాలో విద్యుత్ శాఖ కార్యాలయం ఉంది. అక్కడి ఒక చిన్న ఉద్యోగి అది కూడా కాంట్రాక్టు పద్దతిలో కొనసాగుతున్నాడు. అక్కడిక నిత్యము కరెంటు చార్జిలు చెల్లించడానిక వినియోగదారులు వస్తుంటారు వారితో ఎలా ఉండాలో తెలియని అ వ్యక్తి ఏకంగా కుర్చీపై రెండు కాళ్లు పట్టి దర్జాగా తనఠీవిని దర్పన్ని ప్రదర్శిస్తుంటే అక్కడకు వెళ్లిన వినియోగదారులు ముక్కున వెల్లు వేసుకుని చూస్తున్నారు. ప్రజలో దేవుళ్లు అనే నానుడి ప్రభుత్వం కార్యాలయాలకు వచ్చే వాఇర పట్ట మార్యాదపూర్వకముగా ప్రవర్ధించాలని అదేశాలు ఉన్నాయి అలాగే వచ్చి పోయే వారితో దురుసుగా ప్రవర్ధించకుండా కుర్చిలో కూరోచబెట్టి సమస్యలు ఓపికగా విని పరిస్కారము చేయాలని ప్రభుత్వం చెబుతుంది. అయితే ఇక్కడున్న అవ్యక్తి పిర్యాదులు విబాగములో ఉన్న చిరుద్యోగి బెంచీపై కాలు మీద కాలు వేసుకుని అయన దర్పం ఠీవి చూసిన ప్రజలు ముక్కున వేలు వేసుకోక తప్పలేదు. అలాగే పండుగ సందర్భముగా కొందరు బిల్లులు కట్టక పోవడముతో కరెంటు కట్ చేశారు. దీనితో చాలా మంది పిర్యాదు ఇవ్వడానికి అక్కడకు రావమడు జరుగుతోంది. సమస్యలను తీర్చమని పోన్ చేసిన పలుకరు గాని కట చేయడానికి ముందుంటారు.

## పెద్దమొత్తంలో కర్ణాటక మద్యం స్వాధీనం

**-రూ.4 లక్షల మద్యం పట్టివేత -30 బాక్సులు,ఓ వాహనం అదుపులోకి**

**-ఇద్దరిపై కేసు నమోదు -రిమాండ్కు తరలించిన పోలీసులు**




**మాధవరం(మంత్రాలయం), సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద పెద్దమొత్తంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు పెద్దకడబూరు మండలం నాగలాపురం గ్రామానికి చెందినచాకలి గంగాధర్, మంత్రాలయం మండలం పరమాన్దొడ్డి తాండ గ్రామానికి చెందిన సుగాలి రమేష్ నాయక్ అనే ఇద్దరు వ్యక్తులు జైలో వాహనంలో కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా వీరివద్దనుండి సుమారు రూ.4 లక్షలు విలువచేసే 30 బాక్సులమద్యాన్ని స్వాధీనం చేసుకునా న్నమన్నారు. 2880 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. జైలో వాహనాన్ని సీజ్ చేశామన్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరివెంట ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ లింగప్రసాద్ సిబ్బంది భరత్, నరసింహారెడ్డి, రాధమ్మ చెక్పోస్ట్ సిబ్బంది గోపాల్, సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

## హెడ్రెగ్యూలేటర్ గేట్ల వద్ద చేపల వేట బంద్

**: వలలు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 12, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం లోని పోతిరెడ్డి హెడ్ రెగ్యూలేటర్ గేట్ల వద్ద చేపల వేట వివాదస్పందంగా మారింది. చాబోలు గ్రామానికి చెందిన సుధాకర్, భాష్కర్లు హెడ్రెగ్యూలేటర్ కింది భాగంలోని రెగ్యూలేటర్కు రెండు వైపుల వుండే మూలల వద్ద వలలు కట్టడంతో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. ఈ విషయంలో మత స్యకారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో సుదాకర్, భాష్కర్లు పోలీసులను అశ్రయించారు. దీంతో ఎస్ఐ లక్ష్మినారాయణ గురువారం చాబోలు, పోతులపాడు, తుమ్మలూరు గ్రామాలకు చెందిన మత్స్యకారులను పోలీసుస్టేషన్ పిలిపించారు. సామరస్యంగా చేపలు పట్టుకోవాలని జాల్లర్లకు నచ్చచేప్ప ప్రయత్నం విఫలం కావడంతో డేంజర్ జోన్లో చేపలు వేటను బంద్ చేయించి, మత్స్యకారుల గుత్తి వలలు, జాలీలు స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్కు తరలించారు.

## శ్రీమఠానికి నీటిశుద్ధి యంత్రాల విరాళం

**:-ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన పీఠాధిపతి**

**:-దాతలను ఆశీర్వదించిన పీఠాధిపతి**



**మంత్రాలయం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో మూడు నూతన నీటిశుద్ధి యంత్రాలను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం ప్రారంభించారు. శ్రీదివి లా ్యబొరేటరీస్ అధిపతులైన నాగేష్, శ్రీనివాస్ల ఆధ్వర్యంలో ఈ యంత్రాలను మంత్రాలయం శ్రీమఠానికి ఉచితంగా అందించారు. వీటిని పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. శ్రీమఠంలోని భక్తులు రద్దీగా ఉండేఅన్నపూర్ణ భోజనశాల, వీరేంద్ర వసతిగృహం సమీపంలో అదేవిధంగా బృందావన గార్డన్ సమీపంలో మూడు స్థలాల్లో వీటిని ఏర్పాటు చేశారు. అనంతరంశుద్ధిచేసిన నీటిని భక్తులకు అందించి ఆశీర్వదించారు. కావున భక్తులకు శుద్ధకరమైన నీటిని అందించాలనే సంకల్పంతో వీటిని ఏర్పాటు చేసినట్లు పీఠాధిపతి తెలియజేశారు. భక్తులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ యంత్రాలను విరాళంగా అందించిన దాతలను పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలతోఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీమఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, ఈఈ సురేష్ కోణాపూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఆకతాయిలకు జైలు శిక్ష



**నంద్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ మరియు డియస్పీ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీన పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద మద్యం సేవించి అమర్యాదగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు తెలిపారు. గురువారం ఇద్దరు నిందుతులను అరెస్టు చేసి కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి అయిదు రోజులు జైలుశిక్ష మరియు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు జరిమాన విధించినట్లుగా పోలీసులు తెలిపారు. ఎవరైన మద్యం సేవించి వాహనాలు నడిపిన, మహిళలను వేధించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**పత్తికొండ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త** అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. గురువారం ఆమె వైకాపా నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లోని పలు గ్రామాలలో అధిక వర్షాలకు టమోటా, ఉల్లిగడ్డ, సజ్జ, వేరుశనగ, పత్తి తదితర నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.20వేలు చొప్పున ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందే పరిస్థితి లేదని రైతులు తీవ్ర ంగా నష్టపోయారని తక్షణమే పంట నష్ట నివారణ అంచనా వేసి ప్రతి రైతుకు పరిహారాన్ని అందేలా తక్షణమే చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాసు, మండల కన్వీనర్ కారం నాగరాజు, వైకాపా జిల్లా నాయకులు బాబుల్రెడ్డి, శ్రీరంగడు, జూటూరు జయచంద్రారెడ్డి, చిన్నహుల్తి, పెద్దహుల్తి, చక్రాల, రాంపల్లి, శభాష్పురం గ్రామాల సర్పంచ్లు కేశవరెడ్డి, నాగరాజు, శ్రీరాములు, మణీంద్ర, రవి, తుగ్గలి మండల వైసిపి నాయకులు రాంపల్లి నాగభూషణ్రెడ్డి, పెండేకల్ గోపాల్రెడ్డి, రాతన ఉమామహేశ్వర్రెడ్డి, లంకాయపల్లి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

**– నగరపాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్**

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలో ఈనెల 15న జరిగే గణేష్ నిమజ్జనానికి వినాయక ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నగర పాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్ గురువారం తెలిపారు. నిమజ్జనం రోజు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించేందుకు వంద మందికిపైగా ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. పారిశుద్ధ్య పనుల కోసం 270 మంది కార్మికులను నియమించినట్లు వెల్లడించారు. నిమజ్జనానికి నగరపాలక రూ.41.25 లక్షలు ఖర్చుచేస్తుందని అందులో రూ.10 లక్షలతో మైకులు, షామియానాలు, విద్యుత్ దీపాలు, రూ.1.5 లక్షలతో 25 ప్రదేశాలలో సిసి కెమెరాలు, లక్షరూపాయలతో కమాండ్ కంట్రోల్ రూమ్, రూ.1.75 లక్షలతో గజ ఈతగాళ్లు, రూ.15 లక్షలతో 8 క్రేయిన్లు, రూ.9 లక్షలతో పెయింట్, రూ.3 లక్షలతో 12 ప్రదేశాల్లో తాగునీటి సరఫరాకు నిధులు వెచ్చిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. నిమజ్జన శోభయాత్రను విజయవంతం చేసేందుకు పోలీస్ ఇతర శాఖల అధికారుల సమన్వయం చేసుకుంటున్నామని, నిమజ్జనం రోజున చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇప్పటికే నగర పాలక అధికారులకు, సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. 6 ఘాట్లలో నిమజ్జనం జరుగుతుందని ప్రతి ఘాట్ వద్ద ఒక క్రేయిన్ ఉంటుందని అదనంగా మరో రెండు క్రేయిన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ముందుజాగ్రత్తగా మత్యశాఖ నుండి గజ ఈతగాళ్ళను పెట్టామన్నారు. నిమజ్జన శోభాయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు.



# ఈ రోడ్డుకు.. మోక్షం ఎప్పుడో..!



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో జ్వాల క్లాంపెక్స్ పక్కన ఉన్న రోడ్డు చాలా తగ్గుగా ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఈ రోడ్డు చివరనా రామసుబ్బారెడ్డి ఆసుపత్రి ఉన్నందున ఈ రహదారిలో ఎక్కువ మంది ప్రజలు తిరుగుతుంటారు. ఈ ప్రధాన మెయిన్ రోడ్డు సిమెంట్ రోడ్డు వేయడం వల్ల గతంలో ఉన్న సిమెంట్ రోడ్డు తగ్గుపడిపోవడం చేత గతంలో ఈ రోడ్డుకు మట్టితోలి గత ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఇప్పుడు వర్షాకాలం రావడంచేత నీటి ప్రవాహంతో ఈ మట్టింతా కొట్టుకుపోయి గుంతలమయంగా మారింది. ఈ రోడ్డు ఎక్కువ తగ్గుపడిపోవడంచేత వాహనదారులు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయబ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా వయస్సుమల్లిన ముసలివారు ఈ ఎగువ దిగువ రోడ్డులో నడవాలంటే ఎక్కడ కిందపడిపోతామోనని భయపడుతున్నారు. బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ జనార్దన్రెడ్డి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కావడంతో నియోజకవర్గంలోని రోడ్లన్ని బాగుపడతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కనుక మంత్రి బీసీ జనార్దన్రెడ్డి వెంటనే ఈ రోడ్డుకు నిధులు మంజూరుచేసి సిమెంట్ రోడ్డును వేయిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ రోడ్డును వెంటనే వేస్తే మంత్రి గారికి రుణపడి ఉంటామని ఆ కాలనీవాసులు అంటున్నారు. కాలనీవాసుల విన్నపం మేరకు రోడ్డు వేయిస్తారని ఆశిస్తున్నారు.